మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
శనివారం 1 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## దేశ్‌పాండే ఫౌండేషన్

# సేవలు విస్తరించాలి

### - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలల నిర్వహణలో దేశ్‌పాండే ఫౌండేషన్ పాలుపంచుకోవాలని వారి సేవలు మరింత విస్తరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి దేశ్‌పాండే ఫౌండేషన్ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఫిబ్రవరి 6 నుంచి 8వ తేది వరకు కర్ణాటక లోని హుబ్లీ లో జరిగే కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని సియం ఆదేశించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ కళాశాలను, ఎంవిఎస్ ఆర్ట్స్ & సైన్స్ డిగ్రీ కళాశాలను దత్తత తీసుకోవాలని ఫౌండేషన్ ప్రతినిధులను కోరారు. సామాజిక సేవలో పేరుపొందిన ప్రఖ్యాత స్వచ్ఛంద సంస్థ దేశ్‌పాండే ఫౌండేషన్ తెలంగాణలో సేవలను విస్తరించడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దేశ్‌పాండే ఫౌండేషన్ సేవా కార్యక్రమాల విస్తృతి పైన చర్చించారు. దేశ్‌పాండే ఫౌండేషన్ అమెరికాతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలలో, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఆర్థిక పరిస్థితుల మార్పు కోసం పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇవ్వడం విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని దేశ్‌పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా దేశ్‌పాండే ఫౌండేషన్ వారిని ముఖ్యమంత్రి అభినందిస్తూ, రాష్ట్రంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాల నిర్వహణలో పాలుపంచుకుంటే సముచితంగా ఉంటుందని, అలాగే మహబూబ్ నగర్‌లోని బాలికల విద్యాభివృద్ధి కోసం ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలను, ఎంవిఎస్ డిగ్రీ కళాశాలను దత్తత తీసుకోవాలని సీఎం దేశ్‌పాండే ఫౌండేషన్ వారికి సూచించారు. సీఎం సూచనలను దేశ్ పాండే ఫౌండేషన్ వారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేశ్‌పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురు రాజ్ దేశ్‌పాండే జయశ్రీ దేశ్‌పాండే దేశ్‌పాండే స్టార్ టాప్స్ రాజు రెడ్డి ప్రతినిధి జి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో సౌకర్యాలు, పౌష్టికాహార

# ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

### - ప్రత్యేక అధికారులు రాత్రి బస చేయాలి
### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా లోని, వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రత్యేక అధికారులతో క్షేత్రస్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ఈ పెంపును క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానాన్ని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఆరోగ్యం, పరిసరాలపై క్షుణ్ణంగా పరిశీలించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం, కూరగాయలు, ఆకుకూరలు, నూనె వంటి వంట సరుకుల నాణ్యతను ప్రత్యేక అధికారులు పరీక్షించి, వాటి కాలపరిమితిని జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. కిచెన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలను శుభ్రంగా కడిగి వాడాలని, పాడైన గుడ్లు, కూరగాయలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని కలెక్టర్ హెచ్చరించారు. గురుకుల పాఠశాలలోని స్టోర్ రూమ్లు, వంటశాలలు పూర్తిగా పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏటువంటి పొరపాట్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థుల ఆరోగ్యం మరియు భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పెంచిన రేట్లకు అనుగుణంగా చార్ట్ లను డైనింగ్ హాల్‌లో ప్రదర్శించాలని

మిగతా 2లో



# 18 బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న వనపర్తి పోలీసులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 18 బస్తాల రేషన్ బియ్యన్ని వనపర్తి ఎస్ బి పోలీసులు జానకి రాములు అస్కని బాలరాజు సాగర్ లు పట్టుకున్నారు.. గ్రామానికి చెందిన కురుమూర్తి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా రేషన్ బియ్యం ను వినియోగదారుల దగ్గర పది రూపాయలకు కిలో బియ్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో శుక్రవారం సాయంత్రం పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు.. 18 బస్తాల్లో ఒక్కొక్క బస్తాలు దాదాపు 35 కిలోల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు..వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి వారి కష్టడికి రేషన్ బియ్యాన్ని అప్పగించారు.. శనివారం సివిల్ సప్లై అధికారులు పంచనామా మేరకు వనపర్తి రూరల్ పోలీస్ లు కేసు నమోదు చేయనున్నారు.

## నేటినుంచి త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక సమీక్ష

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని42 గ్రామపంచాయతీలో నేటి(1తేదీ)నుంచి ఈ నెల10వ,తేదీ వరకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీటి సమస్యలపైన ప్రత్యేక కార్యాచరణతో మండల ప్రభుత్వ అధికారులు ఎంపీడీఓ,ఎంపీఓ,ఏఈలు ప్రతిగ్రామ పంచాయతీని సందర్శించి ప్రజలకు గల త్రాగునీటి సమస్యలను తెలుసుకోనున్నారు.నేడు తీగలపల్లి, సిద్దోటం, కాకర్లపహాడ్, కారుకొండ గ్రామాలను, ఈ(ఎంపీడీఓ, ఎంపీఓ,ఏఈ) అధికారుల బృందం సందర్శించనున్నారని,ఎ ంపీడీఓ జయరాం నాయక్ తెలిపారు.

## చౌడేశ్వరి దేవత దర్శనం చేసుకున్న సింగిరెడ్డి వాసంతి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు చౌడేశ్వరి జాతర సందర్భంగా నాయకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి చౌడేశ్వరి దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు వాసంతి ని సాదరంగా ఆహ్వానించి అమ్మవారి శేషవస్త్రం బహుకరించిన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు వనం.రాములు,దిలీప్ రెడ్డిబి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. విద్యార్థులకు సరిపడే టాయ్‌లెట్లను అందుబాటులో కి తేవాలని, స్పెషల్ ఆఫీసర్లు వారానికి ఒకసారి తప్పనిసరిగా సందర్శించి, నెలకు ఒకసారి రాత్రి బస చేయాలని, విద్యార్థులతో మమేకమవుతూ, వారితో భోజనం చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల విద్య నైపుణ్యాలను పరీక్షించి, సిలబస్ ఎంతవరకు పూర్తయిందో తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ప్రత్యేక అధికారి ఆశ్రమ పాఠశాలను దత్తత తీసుకుని, విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు పంపాలని తెలిపారు. జిల్లాలోని ఏ హాస్టల్లోనూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కృషి చేయాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ప్రపంచంతో పోటీపడి మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను అభివృద్ధి చేశాం

**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**- వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్. మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లను ఘనంగా సన్మానించిన కేటీఆర్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** యావత్ భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని మునిసిపాలిటీలను గ్రామపంచాయతీ అద్భుతంగా తీర్చి దిద్దడమే కాకుండా వాటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు ఇందులో భాగంగా వనపర్తి . వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ను కేటీఆర్ ఘనంగా సన్మానించి అభినందిచారు మున్సిపల్ పాలకవర్గాలు ముగిసిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ చైర్మన్ లను వైస్ చైర్మన్ లను హైదరాబాద్ తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో నగర పాలికల్లో అద్భుతమైన అభివృద్ధి కేసీఆర్ అధ్యక్షతన జరిగిందని భారత దేశంలోనే తెలంగాణ మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు ఆదర్శంగా నిలిచి దేశంలో ఎక్కువ సంఖ్యలో అవార్డులను పొందాయని ఇందుకు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పాత్ర ఎంతో గొప్పదని ఇలాంటి స్ఫూర్తి మునుముందు కొనసాగాలని అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తూ రానున్న కాలంలో మంచి భవిష్యత్తు పొందాలని ఆశీర్వదించారు కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ మధుసూదన్ రావు మాజీ మంత్రులు మహమూద్ అలీ శ్రీనివాస్ గౌడ్ జగదీశ్వర్ రెడ్డి మల్లారెడ్డి సత్యవతి రాథోడ్ తెలంగాణ భవన్ ఇంచార్జ్ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్ లో పాల్గొన్నారు.

# జమ్మలమ్మ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జములమ్మ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జములమ్మ బ్రహ్మోత్సవములపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అందరూ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం దేవాలయానికి ఎక్కువ మంది వస్తారని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ, ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని, ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని ఈ.ఓ కు ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గద్వాల్ నుండి ఎర్రవల్లి వరకు అదనపు ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు, ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా సంఘటనలు జరుగకుండా ఉండేందుకు డైవర్షన్ చేసి, అక్కడ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, నీటి వద్ద ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,ఈ.ఓ పురేందర్, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎక్సైజ్ అధికారి వీరేశ లింగం, సి.ఐ శ్రీను, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిసి కుంట మండల ఎంపీటీసీ స్థానాలపై అఖిలపక్ష సమావేశం

**- తగ్గిన మూడు స్థానాలు, పెరిగిన ఒక స్థానం**



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ , మండలంలో ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి.గతంలో 22 గ్రామపంచాయతీ లకు గాను 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా సిసి కుంట మండలం నుంచి ముచ్చింతల, అప్పంపల్లి, దాసరిపల్లి, తిరుమలాపూర్ గ్రామాలు నూతనంగా ఏర్పడిన కౌకుంట్ల మండలంలో కలపడంతో మండలంలో 18 గ్రామ పంచాయతీలు మిగిలాయి.ముచ్చింతల (1), అప్పంపల్లి, దాసరపల్లి (1) తిరుమలాపూర్, గూడూరు(1) ఎంపిటిసి స్థానాలు ఉండగా గూడూరు మినహా మిగతా నాలుగు గ్రామాలు కౌకుంట్ల మండలంలో కలవడంతో మూడు ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి.ఇక మిగిలిన 18 గ్రామపంచాయతీలలో 10 ఎంపిటిసిల స్థానాలు మిగిలాయి అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాలను కలిపి ఒక ఎంపీటీసీ స్థానం ఉండగా ఈసారి కురుమూర్తి గ్రామానికి ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేశారు.అదేవిధంగా గూడూరు గ్రామాన్ని అమ్మాపూర్ గ్రామంలో కలిపి ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయడంతో మండలంలో ఒక ఎంపిటిసి స్థానం పెరిగి 11 ఎంపీటీసీ స్థానాలు ఏర్పడ్డాయి.ఈసారి కొత్తగా కురుమూర్తి గ్రామానికి ఎంపిటిసి స్థానాని ఏర్పాటు చేశారు.ఈ ఎంపిటిసి స్థానాల ఏర్పాటుపై శుక్రవారం ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు.11 ఎంపీటీసీ స్థానాల ఏర్పాటుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో అఖిలపక్ష నేతలను కోరారు.ఈ 11 ఎంపీటీసీ స్థానాలపై అఖిల పక్ష నేతలు ఎలాంటి అభ్యంతరాలు తెలపలేదని ఎంపీడీవో తెలిపారు.ఈసారి మూడుఎంపిటిసి స్థానాలు తగ్గి ఒక ఎంపిటిసి స్థానం పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన చట్టాల గురించి వారికి అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి, తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 సహా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా, ఆ చట్టం ద్వారా వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉంటుందన్నారు. వృద్ధులకు, ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే వారు నేరుగా ఆర్డిఓ ను సంప్రదించవచ్చు అని చెప్పారు. వృద్ధుల నుంచి దరఖాస్తు స్వీకరించిన అనంతరం 90 రోజుల వ్యవధిలో పిల్లలకు నోటీసులు పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, వృద్ధులకు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వనపర్తి లో నడుపుతున్న వృద్ధాశ్రమానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 60 ఏళ్ల పైబడిన వారికి సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరు పైన జిల్లా సంక్షేమ అధికారి కి సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. అంతేకాకుండా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా కూడా సహాయం పొందవచ్చు అని చెప్పారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, విలేజ్ ఇన్ పార్టనర్షిప్ ఎన్జీవో అధ్యక్షులు నాగేంద్ర స్వామి, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మారిన సిలబస్ కనుగుణంగా విద్యా బోధన కొనసాగాలి

### - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో కాలేజ్‌ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శిశువు సమగ్ర అభివృద్ధిపై ఆన్లైన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతనంగా మారి సిలబస్ కు అనుగుణంగా విద్యార్థులకు విద్యాబోధన కొనసాగాలని, శిశువు సమగ్ర అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు చదువుపై ఏ విధంగా ఆసక్తి పెంపొందించవచ్చునో అనే విషయం తెలుస్తుందని అన్నారు. కార్యక్రమం లో అన్ని బీడీ కళాశాల ఉపాధ్యాయులకు మరియు ప్రిన్సిపాల్స్‌కి శిశువు సమగ్ర అభివృద్ధి అనే సబ్జెక్టు పైన అవగాహన అమెరికాలోని నార్తర్ డాం యూనివర్సిటీ ప్రతినిధులైన రూబీనా ఫిలిప్, షాలిని ఆధ్వర్యంలో కల్పించడం జరిగింది. కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, ఓఎస్‌డీడా మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, నిర్వాహకులుగా ఉపాధ్యాయ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్, విభాగాధి పతి డాక్టర్ జంగం విశ్వనాథ్, డా సురేష్ పాల్గొన్నారు.

## పోమాలలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల్ గ్రామపంచాయితీలో వార్డ్6,7లలో అండర్ డ్రైనేజ్ పనులను మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డి శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్, కామారం నవాజ్ రెడ్డి,గురుకుంట రవీందర్ రెడ్డి,పోమాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయాలి



**మాగనూరు మేజర్ న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాలలో నైనా కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్, సైనిక్ స్కూల్ నవోదయ పాఠశాలలను వెంటనే మంజూరు చేయాలని , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు జాతీయ హోదా కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు భరత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మాగనూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిరసన చేశారు. ఫిబ్రవరి 1 నుండి కేంద్రంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా నారాయణపేట జిల్లా అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నదని నారాయణపేట జిల్లా కేంద్రం అభివృద్ధి కొరకు 500 కోట్ల ప్రత్యేక నిధులు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు. ఇటీవల జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారికి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం కూడా అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. 12 సంవత్సరములుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వ గత బడ్జెట్ లన్ని నారాయణపేట జిల్లాకు నిరాశ కలిగించాయని ఇప్పుడన్న నారాయణపేట జిల్లా ప్రజల ఆశలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సగరం ఆంజనేయులు పుంజనూర్, కె. బాలరాజ్, నరసింహ, నయీమ్, పుంజనూర్ మహాదేవ్, వెంకటప్ప,తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ ని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు.మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపాలిటీ మాజీ కౌన్సర్ యం.డి.అన్వర్ హుసేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యం.డి.మన్నాన్, వన్నెకరి రాజు, యం.డి.సాదిక్ పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల పై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మండలానికి చెందిన అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు పై సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో ప్రధానంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలపై గ్రామాల వారీగా అర్హుల జాబితా వివరాలను కలెక్టర్‌అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా జాబితాలపై కూలంకషంగా చర్చించారు. ఆయా పథకాలకు అర్హుల జాబితాను ఏ ప్రాతిపదికన తయారు చేశారని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. సమీక్షాసమావేశం ఉంటుందని ముందుగానే సమాచారం ఇచ్చినా కూడా ఎందుకు అన్ని వివరాలతో సమావేశానికి రాలేదని ఇద్దరు ముగ్గురు అధికారులను ఆమె నిలదీశారు. గతనెల జనవరి 26 న మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో నాలుగు పథకాల కు సంబంధించి ఎంతమందికి మంజూరీ పత్రాలను అందజేశారని అడిగారు. అలాగే మండల మొత్తంగా ఆయా పథకాలకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని?ఎన్ని బృందాలు సర్వే చేశాయని? వారిలో ఎంతమందిని అర్హులుగా నిర్ధారించారని అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ భరోసా పథకం కింద మండలంలో మొత్తం డిస్పోజ్ చేయాలన్నారు. అభ్యంతరాలు ఎన్ని వచ్చాయన్నారు. అన్నింటినీ తిరస్కరించవద్దని చెప్పారు. ఎంపీడీవో గైడ్ చేయాలన్నారు. డీఆర్డిఓ సైతం అధికారులతో సమీక్ష జరిపి మార్గ నిర్దేశం చేయాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం అమలవుతుందా లేదా అని ఎంఈఓ ను ప్రశ్నించారు. ఖచ్చితంగా మెను ఫాలో కావాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగిన కలెక్టర్ కు మండలంలోని పల్లెర్ల,నందిపాడు పాఠశాలల్లో పాత బియ్యం ఉన్నాయని, ఇటీవలే ఆ బియ్యాన్ని మార్చించి, కొత్త బియ్యాన్ని తెప్పించడం జరిగిందని ఎంఈఓ కలెక్టర్ కు వివరించారు. వంట ఏజెన్సీ, నూనె, ఇతర నిత్యావసర సరుకులను అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెలలో ఎవరెవరు ఎన్ని పాఠశాలలను విజిట్ చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో క్షేత్రస్థాయిలో పరిశీలించి రిమార్క్‌తో పాటు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని కలెక్టర్ కోరారు. కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులు ఇంటి నుంచి కూరగాయలు తెచ్చుకుంటున్నారని అధికారులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండలంలో తమకు కేటాయించిన పాఠశాలలన్నింటికి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెగ్యులర్ గా అదే విధంగా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీ గా ఏర్పడిన మద్దూరు లో పక్కనే ఉన్న చాపన్ చెరువు తండా, ఎర్రగుట్ట తండా, భీంపూర్ నాగంపల్లి గ్రామాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు రోడ్డు విస్తరణ పనులు ఎంత వరకు వచ్చాయని, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. కొత్త మున్సిపాలిటీ కి ఎంత మంది అధికారులను నియమించారని కలెక్టర్ ప్రశ్నించగా నారాయణపేట మున్సిపాలిటీ కి చెందిన ఇంజినీర్, టీపీఓ, అకౌంటెంట్ ను మద్దూరు మున్సిపాలిటీకి ఇన్ చార్జీలుగా ప్రభుత్వం నియమించినట్లు ఇన్‌చార్జీ కమిషనర్ నాగరాజు తెలిపారు. మద్దూరు మున్సిపాలిటీ జనాభా వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ నాలుగు గ్రామాలు విలీనం అయితే మద్దూరు మున్సిపాలిటీ జనాభా 20 వేలు దాటుతుందని తెలిపారు. ఈ మున్సిపాలిటీ లో అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులంతా సమన్వయంతో అర్హులందరికీ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, తహసిల్దార్లు మహేష్ గౌడ్, జయ రాం, ఎంపీడీఓ లు నరసింహ రెడ్డి, కృష్ణా రావు, ఎంఈఓ బాల కిష్టప్ప, ఎంపీఓ రామన్న, ఇరిగేషన్ ఏఈ మమత, వ్యవసాయశాఖ ఏ.వో, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## నాణ్యమైన విద్యను అందించాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఎస్.సి.,ఎస్.టి.,బి.సి. ,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, గురుకుల పాఠశాలల అర్.సి.ఓ.లు,డి.సి. ఓలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా మెనూ అమలు చేయాలని అన్నారు.అన్ని సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రస్తుతం ఉన్న కెమెరాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.హాస్టళ్లు,గురుకుల పాఠశాలల్లో కిచెన్, వాష్ ఏరియా వేరు వేరు గా ఉండాలని అన్నారు.వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లో మురుగు నీరు నిలిచి పోకుండా పరిశుభ్రంగా పరిసరాలు ఉంచాలని అన్నారు. సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలో అత్యవసర ముఖ్య మైన రిపేర్ లు ఉంటే ప్రతిపాదనలు సోమవారం లోగా సమర్పించాలని అన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేసి 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.త్వరలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరా చారి,గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్,సాంఘిక సంక్షేమ శాఖ డి.డి.సుదర్శన్, ఆయా గురుకుల పాఠశాలల అర్.సి. ఓ లు,డి.సి. ఓ.లు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 'క్రీడోత్సవ్ - 2025' పోస్టర్ విడుదల



**కోస్గి మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోస్గి శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవ్ – 2025పోస్టర్ విడుదల చేశారు.శుక్రవారం పట్టణంలోని ఎస్ ఆర్ వి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ,ప్రిన్సిపాల్ జ్యోతి ల ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మరియు మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు, క్రీడలు విద్యార్థుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, పోరాటపటిమ, జట్టు స్ఫూర్తి,సమర్థత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని వివరించారు. ఖేలో భారత్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమంలో, గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, గెలుపోటములను పరిచయం చేసి, వారి జీవిత లక్ష్యాలను సాధించేందుకు సహాయపడడం ప్రధాన ఉద్దేశ మని పేర్కొన్నారు. ఫిబ్రవరి 4 నుండి 7 వరకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. కళాశాలలు మరియు పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ .ఆర్. వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి , పాలమూర్ యూనివర్సిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్,శివ, భరత్ ,వెంకటేష్ ,శ్రీను,గోపాల్,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాద రహిత లక్ష్యంలో భాగస్వాములు కావాలి

### - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో లైబ్రరీ ఆడిటోరియం యందు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ,ప్రమాద రహిత మహబూబ్నగర్ లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే తనతో పాటు మిగితా అమాయకులు బలవుతారని, ఈరోజు నుంచి హెల్మెట్ ఉంటేనే యూనివర్సిటీలో కి అనుమతి ఇచ్చే నిబంధనలు అమలు చేస్తామని, మీకోసం మీ కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని అన్నారు.సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జానకి ఐపీఎస్ మాట్లాడుతూ ,గత సంవత్సరము మహబూబ్నగర్ లో 273 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, కొన్ని రోడ్డు ప్రమాదాలు మనస్సులను కలిచివేస్తాయని, చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెను ప్రమాదాలను అరికట్టవచ్చునని అన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య డి చెన్నప్ప మాట్లాడుతూ ,డ్రైవింగ్ లైసెన్స్ కి అప్లికేషన్ చేసినప్పుడు అందులో ఉన్న రూల్స్ చదవాలని, మధ్యవర్తులను సంప్రదించకూడదని అన్నారు. వ్యాఖ్యాతగా డా అర్జున్ కుమార్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 14 సాఫ్ట్ బాల్ లో జిల్లాకు వెండి పతకం



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** జనవరి 29 నుండి 31వ తేదీ వరకు మెదక్ జిల్లా తూప్రాన్ లో జరిగిన 68 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 14 సాఫ్ట్ బాల్ బాలబాలికల ఛాంపియన్ షిప్ పోటీల బాలికల విభాగంలో ఫైనల్ మ్యాచ్ లో నిజాంబాద్ తో జరిగిన మ్యాచ్ లో ఉత్కంఠంగా పోరాడి మహబూబ్ నగర్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేందర్, నాగరాజు, సుగుణ, సీనియర్ క్రీడాకారులు జిల్లా బాలికల జట్టుకు అభినందించారు.

## అడ్డాకులలో సుద్దాల హనుమంత సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల వనరుల కేంద్రం లో శుక్రవారం మహబూబ్ నగర్ లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కాలేజ్లో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను అడ్డాకల్ ఎంఈఓ వి. కురుమూర్తి, అడ్డాకుల జిహెచ్ఎం జ్యోతి మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.

## వ్యాసరచన పోటీల్లో బహుమతి గెలుచుకున్న విద్యార్థి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లో గల జిల్లా పరిషత్ హైస్కూల్ దామరగిద్ద విద్యార్థి ఎం నవీన్ కుమార్ 10వ తరగతి విద్యార్థి రోడ్డు భద్రత వారోత్సవం వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో మూడవ బహుమతి లభించినది. ఈ కార్యక్రమంలో, డిటిఓ, సిఐ, ఎస్ఐ, జిల్లా విద్యాధికారులు యాదయ్య శెట్టి, రాజేంద్ర కుమార్ ఉపాధ్యాయులు కనకప్ప, అమృత్ తిప్పన్న, గోవింద్ సక్సెన మరియు శంభు లింగం పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్గా చంద్రశేఖర రావు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా శుక్రవారం రోజు చంద్రశేఖర రావు బాధ్యతలు చేపట్టారు. హైదరాబాదులోని విధులు నిర్వహిస్తున్న ఆయన అలంపూర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషకరమని ఆలంపూర్ ప్రజలు అన్నారు. ముందుగా అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో పూజలు చేసిన అనంతరం అలంపూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా చంద్రశేఖర రావు బాధ్యతలు చేపట్టడం జరిగింది. మున్సిపల్ అధికారులు మేనేజర్ జయవర్ధన్ ,సిబ్బంది నారాయణ ,ఆంజనేయులు ,రామచంద్ర రావు, సిబ్బంది తదితరులు ఆయనను అభినందించారు.

## పాఠశాలను సందర్శించిన కమ్యూనిటీ మొబి లైజింగ్ అధికారి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా క మ్యూ ని టీ మొ బి లై జిం గ్ అధికారి యుగంధర్ జి సి డి ఓ సుబ్బలక్ష్మి సందర్శించి పరిశీలించారు మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఏకరూప దుస్తులు రక్షిత మంచినీరు వంటగది లను పరిశీలించారు పదవ తరగతి విద్యార్థుల సంసిద్ధత అంశాలు పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి రమాకాంత్ ఇన్చార్జి హెచ్ఎం రాందేవ రెడ్డి పాఠశాల కమిటీ చైర్మన్ పి వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి కుటుంబ సభ్యులను కష్టాలపాలు చేయొద్దు

**- జిల్లా రవాణా అధికారి బి మానస**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడి కుటుంబ సభ్యులను కష్టాలపాలు చేయొద్దని జిల్లా రవాణా శాఖ అధికారి మానస సూచించారు. రోడ్డు రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జనవరి ఒకటి నుండి నెల రోజుల పాటు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు శుక్రవారంతో ముగిసింది. నెలరోజులపాటు రెండు శాఖల ఆధ్వర్యంలో రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహిస్తూ ప్రజలను రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. శుక్రవారం ముగింపు రోజున ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వేసుకోవడం తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం, మలుపులు చూసుకోకుండా అతివేగంగా వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి అన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురి అయి వారు ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా మిగిలిన కుటుంబ సభ్యులకు కష్టాలు బాధలను మిగిల్చిపోతారని చెప్పారు. అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని, లైసెన్స్ , ఇన్సూరెన్స్, ఫిట్నెస్ లేకుండా నడిపే వాహనాలను గుర్తించి భారీగా జరిమానాలు విధిస్తామని తెలియజేశారు. స్థానిక సి.ఐ. యం. కృష్ణ మాట్లాడుతూ పిల్లల పై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లితండ్రులు, అన్న దమ్ములతో సుఖ సంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రత పై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రులు, అన్నలు వాహనాలతో బయటికి వెళ్ళేటప్పుడు హెల్మెట్ మరచి పోవద్దని, సీట్ బెల్ట్ ఖచ్చితంగా ధరించాలని గుర్తు చేయాల్సిన బాధ్యత పిల్లల పై ఉందన్నారు. జిల్లాలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై సురేంద్ర, వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు గణిత స్టడీ మెటీరియల్ అందించిన మిత్రమండలి 1985 %ూజా% బ్యాచ్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మిత్రమండలి 1985 %ూజా% బ్యాచ్ ఆధ్వర్యంలో డాక్టర్ కె.వి గిరిధర్ స్మారకార్థం శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో (సాయి నగర్) పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా గణిత స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి గౌరవ అధ్యక్షులు గంగాపురం శ్రీనివాసులు, అధ్యక్షులు మండికారి బాలాజీ, ఉపాధ్యక్షులు పుల్జాల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాసులు, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ జీవన్ కుమార్ ,గణిత ఉపాధ్యాయులు మాధవి, లక్ష్మీబాయి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టే విధంగా వారిని ప్రోత్సహిస్తూ మాట్లాడుతూ .ముఖ్యంగా గణితంలో ఉన్న భయాన్ని పోగొట్టే విధంగా సులభరీతిలో గణితం నేర్చుకునే విధంగా సూచనలు, సలహాలు ,సంక్షిప్త పద్ధతులు తెలిపారు. విద్యార్థులందరూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు క్రమశిక్షణతో ప్రయత్నం చేస్తే విజయం వరిస్తుందని తెలిపారు. ఉదయాన్నే లేచి చదువుకోవడం ద్వారా లాభాలు ఉంటాయని తెలిపారు. పాఠశాల నుండి రాబోవు 10వ తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయల నగదు పారితోషికము మిత్రమండలి ఆధ్వర్యంలో ఇస్తారని తెలిపారు.

## ఫిజికల్ సైన్స్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆన్లైన్ పద్ధతిలో ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తము 8 పాఠశాలల నుండి 24 మంది విద్యార్థులు ఆన్లైన్ పద్ధతిలో పరీక్షకు హాజరైనారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రాబోవు రోజులలో ఆన్లైన్ పద్ధతిలో మాత్రమే పరీక్ష ఉంటుంది అని, పదో తరగతి ఉత్తీర్ణులైన తర్వాత ప్రతి విద్యార్థి ఆన్లైన్లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని తెలియజేస్తూ జిల్లాస్థాయిలో దామరగిద్ద మండలంలోని విద్యార్థులు రాణించి మండలానికి మంచి పేరు తేవాలని సూచించారు.వారిలో టి నిశాంత్,జి మహేష్ యాదవ్ టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (బీ ) దామరగిద్ద,టి సువర్ణ కె జి బి వి దామరగిద్ద జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.మండల స్థాయి పోటీలను తిప్పన మరియు శ్రీనివాస్ రెడ్డి హరి గోవింద్ సక్సేనా మరియు వివిధ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది.జిల్లా సైన్స్ ఫోరం అధ్యక్షుడు బిజీ కనకప్ప మాట్లాడుతూ విద్యార్థులకు ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించడం వల్ల ఫలితాలు వెంబడే తెలియజేయడం జరుగుతుందని మరియు జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆన్లైన్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ముందు ముందు పరీక్ష యొక్క విధానము విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది.

## పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవంనిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం ఎ గురించి, పోక్సో చట్టం%ూజ=%(పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా జిల్లెల ఆదిత్య రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం నగరాల గ్రామానికి చెందిన కేశపాగ బాలమసమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఏ ఐ సి సి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి మృతికి సంతాపం తెలియచేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని వారు తెలియజేయడం జరిగింది. అలాగే ఆదిత్య రెడ్డి ఆదేశాల మేరకు వారు పంపిన డబ్బుని మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ యస్ పురుషోత్తం యాదవ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చందు, శ్రీరంగాపూర్ మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి రమేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీరాములు, అనిల్, తదితరులు పాల్గొన్నడం జరిగింది.

సూర్య
www.suryaa.com



## చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా పెబ్బేరులో కొలువైన అమ్మ వారిని శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో జాతర పరిసరాలు కలియ తిరుగుతూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరచారు.అనంతరం గద్దర్ అన్న జన్మదిన సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడ్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, పెబ్బేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేష్ నాయక్, పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు షకీల్, సునీల్, సుగురు శివ, జానంపేట నరేష్ కుమార్ రెడ్డి, మాజీ గొర్రెల కాపరుల సంఘం డైరెక్టర్ మండగిరి రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ మంత్రి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రొఫెషనల్ ఫోటో %ఒ% వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మహబూబ్ నగర్ జిల్లా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలపడం జరిగింది. అదేవిధంగా వారికి గుర్తింపు కార్డులను అందజేయడం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేష్, అధ్యక్షులు కుమ్మరి నర్సింహా, ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్, కరుణాకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, మాధవరెడ్డి, హబీబ్ మరియు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన అందించాలి

### - మండల విద్యాధికారి మురళీకృష్ణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పరికరాలను ఉపయోగించి అన్ని సబ్జెక్టుల విషయపరిజ్ఞానాన్ని పెంపొందించాలని మండల విద్యాధికారి మురళికృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం లాల్‌కోట జడ్పీఉన్నత పాఠశాలలో ప్రాథమిక కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ కిట్ ను ప్రదర్శించారు.గణితం కు సంబంధించిన పరికరాలైన టెన్ గ్రామ్స్, స్ట్రింగ్ ఆర్ట్స్, శకుని పాచికలు, 2%ు, 3ు% ఆకారాలతో పాటు పరిసరాల విజ్ఞానాన్ని కి సంబంధించిన జంతువుల అడుగుజాడలకు సంబంధించిన చార్ట్ ను ఉపయోగించి విద్యార్థులు అడుగుజాడల ఆధారంగా జంతువులను గుర్తిస్తారన్నారు.తెలుగు, ఆంగ్లంకు సంబంధించిన అక్షరాలు, పదాలు ,కథల సంబంధించిన పరికరాలతో బోధనతో విద్యార్థులకు సులువుగా పాఠ్యాంశాలు అర్థమవుతాయన్నారు.విద్యార్థులకుసులభంగా అర్థమయ్యే విధంగాపరికరాలను ఉపయోగించి విద్యాబోధన కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కాంప్లెక్స్ సమావేశంలో వివిధపాఠశాలలకుచెందినకాంప్లెక్స్ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐజ ప్రజల గుండెలలో నిలిచిపోయిన మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు

**- తన సొంత నిధులతో ప్రజల అవసరాలను తీరుస్తున్న మాజీ వైస్ చైర్మన్**
**- రెండుసార్లు చైర్మన్గా తప్పిదం చేశాం - టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**- ఐజ మున్సిపల్ చైర్మెన్గా టిఆర్ఎస్ నుంచి చేయడం ఖాయం**






**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్న ఐజ మున్సిపాలిటీలోని గత రెండుసార్లుగా మున్సిపల్ చైర్మన్ గా కావాల్సిన ఐజ మాల నరసింహులు ప్రజల గుండెలలో నిలిచిపోయి తెలంగాణ రాష్ట్రంలోనే టీఆర్ఎస్ పార్టీకి అండదండలుగా ఉంటూ పార్టీకి అనేక సేవలు చేస్తూ ఐజ మున్సిపాలిటీలో ప్రజల అవసరాలను తీరుస్తూ తన యొక్క సొంత నిధులతో ప్రజలకు కావలసిన అవసరాలను దగ్గర నుండి తీరుస్తున్న వ్యక్తిగా ముందుకు వెళుతూ ఉన్నాడని తెలంగాణ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం రోజు హైదరాబాదులోని తెలంగాణ భవన్లో కేటీఆర్ చేతులమీదుగా ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు మరియు వైస్ చైర్మన్ లకు ఆత్మీయ సత్కారం సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్న ఐజ మున్సిపాలిటీలో గత రెండుసార్లు కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్గా కావాల్సిన మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు కాలేకపోయాడని కీర్తిశేషులు అయిన ఐజ తిరుమల్ రెడ్డి మాల నరసింహులు మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలని చాలా తాపత్రయ పడడం జరిగిందని మాల నరసింహులు చైర్మన్ కొరకు గతంలో ఐజ కీర్తిశేషులు తిరుమలరెడ్డి గతంలో తన దృష్టికి తీసుకురావడం జరిగిందని కానీ కొన్ని తప్పిదాల వల్ల మాల నరసింహులు చైర్మన్ పదవి తప్పిపోయిందని ప్రస్తుతం వచ్చే ఎన్నికలలో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో ఐజలో నిర్వహించబోయే మున్సిపాలిటీలోని ఎన్నికలలో మాల నరసింహులు ను గెలిపించి మున్సిపల్ చైర్మన్ గా చేసే బాధ్యత నేను తీసుకుంటానని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీలలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో శుక్రవారం రోజు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని ఆయన చేతుల మీదుగా సన్మానించారు. అలాగే రాష్ట్రంలోని పార్టీ కొరకు సేవలు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లను దృష్టిలో ఉంచుకొని వారి కొరకు టిఆర్ఎస్ పార్టీ కట్టుబడి వారి సేవలను గుర్తించి వారి కొరకు మంచి గుర్తింపు తీసుకురావడం జరుగుతుందని అన్నారు.

●మాల నరసింహులు అంటే ప్రజల గుండెలలో నిలిచిన వ్యక్తి : ఐజ మున్సిపాలిటీలోని తన గుర్తింపును ప్రజల గుండెలలో నిలిచిపోయిన వ్యక్తిగా ప్రజల అవసరాలకు కావలసిన సమస్యలను తీరుస్తూ మున్సిపాలిలో ముందుకు వెళుతున్న మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న ఐజ మున్సిపాలిటీ లోని 20 వార్డులలో గతంలో ఆలు పెరగని నాయకుడైన కీర్తిశేషులు ఉత్తనూరు తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన గుండెలలో నిలిచిపోయిన వ్యక్తి మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు అని అన్నారు. ఐజ మున్సిపాలిటీలోని 20 వార్డులలో ఎవరికి ఆపద వచ్చిన తన ఆపదగా అనే నిలుచుకొని ముందుకు వెళుతూ ప్రజల యొక్క సమస్యలను తన సొంత నిధులతో తీరుస్తూ ఏ ఒక్కరిని తన యొక్క పదవీకాలం ఉన్నంత వరకు ఎలాంటి పదవులను డబ్బులను ఆశించకుండా తన సొంత నిధులతో ప్రజలకు కావలసిన సమస్యలను తీరుస్తూ ముందుకు వెళ్లే వ్యక్తి ఐజ మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు.

●ప్రజలతో సత్సం వందలు పెట్టుకున్న మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు: తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో 4 మున్సిపాలిటీలలో ఉన్న ఐజ మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా టిఆర్ఎస్ వైస్ చైర్మన్ గా తన విధులను నిర్వహించిన ప్రస్తుత మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు తన యొక్క శక్తి స్థాయిలో ప్రజలకు కావాల్సిన అవసరాలను తన సొంత నిధులతో ప్రజల సమస్యలను తీరుస్తూ ముందుకు దూసుకు వెళ్లి ఐజ మున్సిపాలిటీలో ఒక వ్యక్తిగా కాకుండా ఒక శక్తిగా ముందుకు దూసుకు వెళ్లి ప్రస్తుతం ఐజ మున్సిపాలిటీలోని ఆయా వార్డులలో ప్రజల యొక్క గుండెలలో నిలిచిపోయిన వ్యక్తి ప్రస్తుత వైస్ చైర్మన్ మాల నరసింహులు అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రస్తుతం ఐజ మున్సిపాలిటీలోని ఎమ్మెల్యేల ఎన్నికలలో ప్రతి వార్డులో ఉన్న ఓటర్లను తన భుజస్కందాలపై వేసుకొని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గెలుపు కొరకు ప్రస్తుత ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు ముందుకు దూసుకు వెళ్లి భారీ మెజార్టీతో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గెలుపు కొరకు కృషి చేసిన వ్యక్తిగా అభివర్ణించాడు. భవిష్యత్తులో ఐజ మున్సిపల్ లోని మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి అనేక అండదండలు ఉంటాయని ఈ సందర్భంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయనకు హామీ ఇచ్చారు. అనంతరం ఐజ మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఘనంగా సన్మానించారు.

## కౌకుంట్ల మండలం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం

### - కౌకుంట్ల మండల నూతన ఎంపీడీవో కార్యాలయం ఓపెనింగ్ - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ పాలన సేవలు మరింత చేరువయ్యాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోగా శివప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ మండలంలో ఇదివరకు తాహసిల్దార్ కార్యాలయం ఏర్పడి ప్రజలకు రెవిన్యూ సేవలందిస్తుందని ,ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయం ప్రారంభంతో ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మండల ప్రజలకు మరింత మేలు జరుగుతుందని చెప్పారు. ఎంపీడీవో కార్యాలయ ఏర్పాటుతో ప్రజలకు పాలన సౌలభ్యంగా ఉంటుందన్నారు. అధికారులు అందుబాటులో ఉండటం వల్ల పనులు సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని ఇచ్చిన హామీల్లో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా పథకానికి, సంబంధించిన డబ్బులను జమ చేస్తున్నామని పేర్కొన్నారు.రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అయినట్లు మెసేజ్ వస్తుండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతూ ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,కౌకుంట్ల మండల అధ్యక్షులు యం.రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మాజీ సర్పంచ్ స్వప్న, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, కురుమూర్తి దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కమిటీ చైర్మన్ కథలప్ప, అధికారులు దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు, కౌకుంట్ల ఎంపీడీవో శివప్రసాద్, తాహసిల్దార్ కృష్ణయ్య, ఏపిఎం రామన్న, యువజన అధ్యక్షులు నరేష్, మాజీ ఉపసర్పంచ్ నీలి నరసింహులు, ఓబిసి ఆంజనేయులు, గ్రామ అధ్యక్షులు ప్రభు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మన్యపు రెడ్డి, వడ్ల సురేంద్ర చారి ,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు ప్రార్థనా శాలువాల పంపిణీ



**పాలమూరు మేజర్ న్యూస్:** హజ్రతే సయ్యదా జైనబ్ అలైహిసలాం జయంతిని పురస్కరించుకొని గులేమానే అహ్లెబైత్ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల-3 పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు ప్రార్థనా శాలువాలు (దుప్పటాలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సయ్యదా జైనబ్ త్యాగం, ధైర్యసాహసాల గురించి బాలికలకు వివరించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సయ్యదా జైనబ్ స్ఫూర్తితో బాలికలు పట్టుదలతో చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో బాలికల-3 పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, గులేమనే అహ్లెబైత్ అధ్యక్షులు మీర్ షోయబ్ అలీ, సభ్యులు జహంగీర్ పాష ఖాద్రీ, మహ్మద్ ఫారూఖ్ ఖాన్, సయ్యద్ అమీర్, మహ్మద్ అబ్దుల్ రహెమాన్, మహ్మద్ నజీర్, సయ్యద్ ఖమర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించాలి : డీఎస్పీ వెంకటేశ్వర్లు





కల్వకుర్తి మేజర్ న్యూస్ : వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్టు ను ధరించాలని కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. శు క్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహాన్ మోటార్స్ హీరో షోరూంలో డెస్టినీ 125 సిసి నూతన వాహనం లాంచింగ్ కార్యక్రమానికి డిఎస్పి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధునాతన ఫ్యూచర్లతో అందుబాటులోకి వచ్చిన ఈ వాహనం సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో ఉందన్నారు, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తో పాటు యజమానికి ప్రమాద బీమా చేసుకోవాలని డీఎస్పీ పేర్కొన్నారు, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ గమ్యానికి చేరుకోవాలని సూచించారు, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు, ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, షోరూం యజమాన్యం దన్నోజు నరేష్ చారి, సిబ్బంది బాలరాజ్, కష్టమర్లు తదితరులు ఉన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ప్రజా కవి గద్దర్

### - జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పి శ్రీనివాస్



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: తన ఆటపాటలతో ప్రజలలో చైతన్యాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ప్రజా కవి,ప్రజా గాయకుడు గద్దర్ అని జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను తెలంగాణ చౌరస్తా,రెడ్ క్రాస్ కార్యాలయం వద్ద జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి.శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్‌లు జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు అశోక్ చారి, విజయ్ కాంత్, జయ ప్రకాష్, ఉదయ్, ఫ్రాంక్లిన్, సంతోషమ్మ, పద్మ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం



కృష్ణ మేజర్ న్యూస్ : మండలంలోని ఆలంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం సురేఖ పదవి విరమణ పొందారు. అనంతరం సురేఖ మహదేవ్ దంపతులకు పాఠశాల బృందం, పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో అలరించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, మహదేవ్ దంపతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, జీహెచ్ఎం గణేష్ సింగ్, కిషోర్ కుమార్,మాజీ సర్పంచ్ రామకృష్ణ ధని, శివరాజ్ పాటిల్, బికెఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి,పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి,సోమశేఖర్ గౌడ్ నల్లే నర్సప్ప, ఆంజనేయులు, తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, ఎన్. శివరాజ్, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాసులు, ఎంఆర్ అజయ్,రవితేజ,అనిల్ కుమార్, బలరాం,సిఆర్పి అమీన్ రెడ్డి,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు

అలంపూర్ మేజర్ న్యూస్ : కులం పేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందని అలంపూర్ ఎస్సై తెలిపారు. ఎస్సై కలిపిన వివరాల ప్రకారం కర్నూలుకు చెందిన ఆపరేషన్ హౌసింగ్ డెవలపర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఆకుల అశోక్ కుమార్ పై ఉండవల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడం జరిగింది అన్నారు. ఉండవెల్లి మండలం పుల్లూరు సువార్త సర్వే నెంబర్లు 430 /అ,433/అ లలో ల్యాండ్ కొన్న కాసేపు రాజు హద్దులు చూడడానికి వెళ్లిన సమయంలో ఇది మాది అని కులం పేరుతో దూషించి బెదిరించి అసభ్యకరమైన బూతులు మాట్లాడడం జరిగిందన్నారు. ఆకుల అశోక్ కుమార్, బికే సింగ్ ,కుసులూరు మురళి, నాగేశ్వర్‌రెడ్డి ,రఘువీరు సింగ్ ,ఐదుగురుపై ఫిర్యాదు చేయగా ఉండవల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## బీసీ రాజకీయ యుద్ధభేరికి తరలిరండి : బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్




మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్: ఫిబ్రవరి 2వ తేదీన హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు అత్యధిక సంఖ్యలో బీసీలు తరలి వచ్చి విజయవంతం చేద్దామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 77 సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలందరం ఏకం కావాలనే లక్ష్యంతో ఈరోజు బీసీ సమాజం మొత్తం ఎదురు చూస్తుందని, భవిష్యత్తులో రాజ్యాధికారం సాధించుకునేందుకు అందరం ఐకమత్యంతో ముందుకెళ్లాలని సంకల్పంతో ఈరోజు బీసీ లు ఉన్నారన్నారు. ఈరోజు అన్ని బీసీ కులాలు ఏకమై ముందుకు వెళుతున్న ఈ తరుణంలో అగ్రవర్ణ నాయకులకు గుబులు మొదలైందని, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు పాల్గొంటున్న ఈ సభ ద్వారా రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా బీసీ భావజాలం పెరిగేందుకు దోహదం పడుతుందన్నారు. రేపు జరగబోవు రాజకీయ యుద్ధభేరి సభలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రద్దు గురించి, బీసీలకు పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్ ప్రకటించాలని తదితర అంశాలపై జరుగు సభలో బీసీలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని మద్దతు పలకాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రాత్మక సభగా రేపటి బిసి రాజకీయ యుద్ధభేరి ఉండబోతుందని, ఇంతవరకు లక్షలాది మందితో ఒక బీసీ సభ జరగడం మొదటి సారి అని అటువంటి సభలో పాల్గొని భవిష్యత్తు రాజ్యాధికార సాధన దిశగా జరుగుతున్న నిర్ణయాలలో మనము పాలుపంచుకున్న వారమవుతామని ఆయన అన్నారు .వివిధ పార్టీలలో ఉన్న బీసీ నాయకులందరూ తమ పార్టీ జెండాలను పక్కనపెట్టి బీసీ ఎజెండాతో సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రైవేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్

### - ప్రగతిశీల మహిళా, యువజన సంఘం



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్ని రకాల వ్యాధులకు వైద్యం వెంటనే అందించాలని మరియు ప్రైవేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం రోజు నారాయణపేట జిల్లా వైద్యాధికారి కార్యాలయం డిఎంహెచ్ఓ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి మరియు డిఎంహెచ్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి ప్రగతిశీల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రభుత్వాసుపత్రుల పరిస్థితులు మాత్రం మారడం లేదన్నారు జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు లేదని అన్ని రకాల వ్యాధులకు డాక్టర్లు నియమించడం లేదని వారు అన్నారు దీనికి తోడు ప్రైవేట్ హాస్పిటల్ లో పేద ప్రజలు వెళ్లడం వలన అనవసరమైన టెస్టుల పేరుతో స్కానింగ్ ల పేరు తో ఇబ్బంది పెడుతూ ఇష్టంగా మందులు రాస్తూ ఫీజుల దోపిడీకి గురి చేస్తున్నారన్నారు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి మండల కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని గ్రామాలలో పట్టణాలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్ని రకాల టెస్టులు చేసి వాళ్లకు మందులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాం లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు యాదగిరి పి వై ఎల్ జిల్లా కోశాధికారి రాము సహాయ కార్యదర్శి అంజప్ప జిల్లా కమిటీ మెంబర్లు ఎల్లప్ప బాలు మల్లేష్ శ్రీకాంత్ శ్రీను ఇస్మాయిల్ హన్మంతు పి ఓ డబ్ల్యు జిల్లా కోశాధికారి మహాదేవి. జిల్లా కమిటీ సభ్యులు సునీత, ఏ లక్ష్మి, అరుణ, రాధమ్మ, పద్మ గజాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## లిక్కర్ మాఫియా స్కాం బయటపడుతుందనే డైవర్ట్ పాలిటిక్స్ తెరలేపినా కెసిఆర్

### - బండి వేణుగోపాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓర్వలేక ఫామ్ హౌస్ లోనే ఉండిపోయిన కేసీఆర్. ఒక్కసారిగా శుక్రవారం రోజు ఒక్క దెబ్బ కొడతా అది బలంగా కొడతా అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. అసలు ఈ మాటల వెనక అసలు నిజం కెసిఆర్ కూతురు కవిత కేరళ లిక్కర్ మాఫియా స్కాం బయటపడుతుందని ఉద్దేశంతో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను దాని నుండి మరిపించడానికి డైవర్ట్ పాలిటిక్స్ కి తెర లేపారు అని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి నేడు గొప్ప గొప్ప మాటలు మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కాంలో అరెస్టయి జైల్లో ఉండి ఒక ముఖ్యమంత్రిని జైలుకు పంపించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత అన్న విషయాన్ని మర్చిపోయినట్టున్నారు. ఇప్పుడు మళ్లీ కేరళలో లిక్కర్ స్కాంలో తన కూతురు పేరు బయటపడడంతో ఉన్న పరువు కాస్త ఎక్కడ పోతుందో అనేనిరాశలో కెసిఆర్ మాట్లాడినట్టున్నారు. తెలంగాణలో డైవర్ట్ పాలిటిక్స్‌కి తెర లేపారు. ప్రతిపక్ష నేతగా ఒక్కసారి అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లోనే ఉండి పత్రిక ప్రకటన ఇవ్వడమే దీనికి ఉదాహరణగా కనబడుతుంది. కాబట్టి ఇప్పటికైనా ప్రతిపక్ష నేతగా ప్రజల్లోకి అసెంబ్లీకి రావాలని అన్నారు. అంతేతప్ప తమ కూతురు కొడుకు జైళ్లకు పోతారేమో అని తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ కి తెరలేపి ఇలాంటివి ప్రకటనలు ఇస్తున్న కేసీఆర్ ఇప్పటికైనా ప్రజల్లోకి అసెంబ్లీకి రావాలని అని అన్నారు. కాబట్టి తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు.

## కేంద్ర బడ్జెట్లో వెనుకబడిన నారాయణపేట జిల్లాను నిర్లక్ష్యం చేయొద్దు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంక ట్రామిరెడ్డి



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ : నేటి నుండి జరుగుతున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలలో నారాయణపేట జిల్లా నిర్లక్ష్యం చేయొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంక ట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్లే కార్డులు ప్రదర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ నారాయణపేట జిల్లా కేంద్రంలో సైనిక పాఠశాలను వెంటనే మంజూరు చేయాలని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గత హామీ మేరకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాలుగా ఎన్ డి ఎ హయంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం. నారాయణపేట జిల్లాకు ఎలాంటి న్యాయం చేయలేదని ఈసారైనా నారాయణపేట ప్రజలు యొక్క ఆశలు నెరవేర్చాలని అందుకు కేంద్ర ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు తగిన ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఈ ప్లే కార్డ్స్ ప్రదర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రామ్ సిపిఎం జిల్లా నాయకులు గోవింద్ రాజ్, దస్తప్ప బొమ్మన్‌పాడ్ బాల్ రామ్ , కాశప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్ సిపిఎం నాయకులు సత్యప్ప తదితరులు ఉన్నారు

## రక్తదానం ప్రాణదానం : జిల్లా యువశక్తి ఫౌండేషన్




వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మానవత్వంతో 2 రోజుల పసిబిడ్డకు ప్రాణం పోశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు .వివరాలోకి కల్వకుర్తి మండలానికి చెందిన అనిత పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్ లో డెలివరీ కోసం అడ్మిట్ అయింది.అనంతరం పాప పుట్టడంతో పాపకు



రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే ఎబి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకు లలో దొరకకపోవడంతో ఆందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు జనార్ధన్ సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు. మానవత్వంతో స్పందించిన ఫౌండేషన్ మెంబెర్ ప్రభాకర్ రక్తదానం చేసి పసిబిడ్డ ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది.కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం.కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, శ్రీకాంత్ , కానిస్టేబుల్ మహేష్ నాయుడు మరియు నరేష్,మేకల శివ, అశోక్ గౌడ్ , మోహన్ కుమార్,అంజి సోమేష్ పాల్గొన్నారు.

## దళిత, ప్రజా, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అంబేద్కర్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలను పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల అమరవీరుల స్తూపం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా పోరాటం కొనసాగించాడని,ప్రత్యేక తెలంగాణ పోరాటంలో తన పాటలతో ప్రజలను చైతన్యం చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ప్రత్యేక భూమిక పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ పాండు పాతుకుల శ్రీశైలం, రవి, మేకల పాండు, యతిరాజు, నాగేష్, మాణిక్ బాబు, మహబూబ్ అలీ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**చారకొండ మేటర్న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర దేవాలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పారాయణం అభిషేకం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో అనిత, విజయలక్ష్మి, నర్మదా, సంతు, వరలక్ష్మి, వనజ, విమల, శ్వేత, సంధ్య, నిర్మల, హరిత, దివ్య, శివలీల, మంగమ్మ, ప్రమీల, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం దేవాలయ చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాత సేవ, అభిషేకాలు, వాసవి మాత పారాయణం, పల్లకీ సేవ, సామూహిక కుంకుమార్చన, హెూమం అగ్నిగుండం ప్రవేశం కార్యక్రమాలను నిర్వహించారు, ఆదే విధంగా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, బోజన ప్రసాదాలు అందజేసినట్లు దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాసులు జిల్లా సంఘం అధనపు కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్,వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య సంఘం,అవోప, వాసవి క్లబ్ అనుబంధ సంఘాలు ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక, యువజన సంఘం అధ్యక్షుడు తరుణ్, తదితరులు ఉన్నారు.

## విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ కి ఘన నివాళులు అర్పించిన యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోరాటంలో తన ఆట పాటలతో ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో గద్దర్ చిత్రపటాన్నికి గద్వాల తాలూకా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు ఘన నివాళులర్పించారు. ధరూర్ రవి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, కేఎంఎస్ శ్రవణ్ కుమార్, ఆనంద్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, ధోని ఆంజనేయులు,జమ్మిచేడు రాము,బిల్డర్ రామకృష్ణ, వడ్డే కృష్ణ తదితరులు ఉన్నారు.

## కబడ్డీ పోటీలో మొదటి స్థానం ఎంపికైన విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడి పోటీలలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు మొదటి స్థానంలో ఎంపికయ్యారని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి తెలిపారు. విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో ప్రతిభ చూపినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని సూచించారు. మొదటి స్థానంలో ఎంపికైన విద్యార్థులను చైర్మన్ నరేందర్ జి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సహారా, పి ఈ టి వీరన్న, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సతీష్ పాల్గొన్నారు.

## గద్దర్ గొప్ప కళాకారుడు : ఎం. ఏ.రషీద్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సామాజిక అస మానతలు, తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. ఎ. రషీద్ అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను స్థానిక మినీ స్టేడియం దగ్గర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక కళాకారులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆట పాటలతో ఉదయం నుండి గద్దర్ స్వయంగా పాడిన పాటలు,ఆయన పై కళాకా రులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సాంస్కృతిక శాఖ6 కళాకారులు తదిత రులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సామాజిక న్యాయ కమిషన్ స్టేట్ సెక్రెటరీగా వత్తుగుండ్ల గ్రామ వాసి హన్మంతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల సామాజిక న్యాయ కమిషన్ స్టేట్ సెక్రెటరీ గా నారాయణ పెట్ జిల్ల వత్తుగుండ్ల గ్రామనికి చెందిన హన్మంతును నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మహతాబ్ రాయ్ ఆదేశాలు జారీ చేశారు అనంతరం హన్మంతు కు రాష్ట్ర అధ్యక్షులు సర్వేందర్ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా గతంలో కూడా డిస్టిక్ సెక్రెటరీ గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణగా పనిచేయడం జరిగిందన్నారు అలాగే ఆల్ ఇండియా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అందజేసే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు 2022 కూడా తీసుకోవడం జరిగిందని. నాపై నమ్మకంతో స్టేట్ సెక్రటరీ తెలంగాణ బాధ్యతలు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డి సర్వేందర్ సహకరించిన జి రాజ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే రోజుల్లో కూడా మానవ హక్కుల సామాజిక న్యాయ కమిషన్ కు తన వంతుగా కృషితో పనిచేస్తూ మాకు తీసుకువెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలియజేశారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన సాకలి పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు ఈ కార్యక్రమంలో ఎండి గౌస్ లచ్చు గౌడ్ సిలక్ష్మయ్య బొగ్గు కురుమయ్య వంగూరి ఆంజనేయులు చంద్రయ్య రాములు దస్తగిరి ఏర్పుల శీను మాసయ్య సికిందర్ సురేష్ అనిల్ తదితరులున్నారు.

## సామాజిక అసమానతలు తెలంగాణ సాధన కోసం గళ మెత్తిన ప్రజా యుద్ధనౌక గద్దర్

### జిల్లా పౌర సంబంధాల అధికారి పీ సీతారాం...





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సామాజిక అసమానతలు, తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం అన్నారు. జనవరి, 31 శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక కళాకారులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆట పాటలతో ఉదయం నుండి గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ప్రజా సంఘాల నాయకులు సతీష్, గంధం నాగరాజ్, చీర్ల చందర్, జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ కళాకారుడు ప్రజాయుద్ధ నౌక గద్దర్

### - జిల్లా పౌర సంబంధాల అధికారి మహమ్మద్ ఆ రి పుద్దిన్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రపంచం మొత్తం గర్వించదగ్గ కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి మహమ్మద్ అరీఫుద్దీన్ అన్నారు. శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను వైయస్ఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర సంస్కృతిక శాఖ ఆధ్వర్యములో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతొ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల ఆట పాటలతో గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు రేలారే ప్రసాద్, రమాదేవి, స్వామి, కేశవులు, కృష్ణ, హజరత్, రాహుల్, భూపతి, కవిత, ప్రజా సంఘాల నాయకులు, అఖిల పక్ష కమిటీ నేతలు, ప్రజానాట్య మండలి మరియు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మహర్పన దినోత్సవం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతా ఆత్మ అర్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వాసవి మాత చిత్రమటానికి పూల దండలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అశోక్ కుమార్, మోహన్ ,రాజు, సునీల్ ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మండల స్థాయి భౌతికశాస్త్రం ఆన్లైన్ పరీక్ష

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి భౌతిక శాస్త్రం పై ఆన్లైన్ పరీక్ష విద్యార్థులకు నిర్వహించారు ఫిజికల్ సైన్స్ ఆన్లైన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి స్థానంలో పదవ తరగతి విద్యార్థి బాబులాల్ గెలుచుకోగా రెండో స్థానం జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ రజిత గెలుపొందగా మూడవ స్థానం జడ్పిహెచ్ఎస్ ఏదుట్ల పవన్ సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా అధికారులు విద్యార్థులను అభినందించారు.

సూర్య
www.suryaa.com
శనివారం
1 ఫిబ్రవరి 2025

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు : జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**అలంపూర్ మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి. ఓ శ్రీనివాస రావు, డీ.డబ్ల్యు.ఓ సునంద, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్, సి.ఐ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు బారిగేట్లు ఏర్పాటును ప్రారంభించిన ఎస్.ఐ విక్రమ్




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొల్లూరు గేట్ దగ్గర షాద్ నగర్ పట్టణంలోని విజయ హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ చందూలాల్ రాథోడ్ సహకారంతో ఏర్పాటుచేసిన వేగనిరోధక భారీ గేట్లను రోడ్డు ఇరువైపులా ఎస్ఐ.విక్రమ్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లూరు గ్రామ పెద్దలతో యువకులతో రోడ్డు ప్రమాదాల నివారణకు,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,మైనర్ లకు బైకులు ఇచ్చి తప్పు చేయరాదని అవగాహన కల్పించారు.ఆన్ లైన్ సైబర్ మోసగాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఒక కెమెరా పదిమంది పోలీసుకు సమానమని,ప్రజలు బాధ్యతగా పోలీసులకు సహకరించాలని గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రాజు,ఉమ్మడి గ్రామపంచాయతీ పెద్దలు జె ట్టిగారి కృష్ణయ్యగౌడ్,లంబ వెంకటయ్య,సెవ్యా నాయక్,గోపాల్ గౌడ్, లింబ్య నాయక్, సత్యనారాయణ గౌడ్, ఎం.వెంకటయ్య, చెన్నయ్య, రమేష్ నాయక్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పలతకు పదవీ విరమణ సన్మానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ మాడ పుష్పలత ఎస్.ఏ(తెలుగు)పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ఘనంగా జరిగింది.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరఫున జిల్లా బాధ్యులు,మండల బాధ్యులు సంఘ సభ్యులు అందరూ మాడ పుష్పలతని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం బాబునాయుడు,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు,ప్రవీణ్ కుమార్,మండల అధ్యక్షులు డి.సుధీర్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మణికుమార్, కోశాధికారి కృష్ణ కుమార్,మండల తపస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈ నెల 7న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈనెల 7న చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్లను ఆ సంఘం నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఆవిష్కరించారు. మాదిగ ఉపకులాల ప్రజలు యువత లక్షలాదిగా తరలిరావాలని కోరారు. గోడ పత్రిక విడుదల చేసిన వారిలో ఎంఈఎఫ్, మహిళా నాయకురాలు కావలి కృష్ణయ్య, బాలరాజు, తగవుల ప్రభాకర్, శ్రీరాములు, కాన్సిరాం,రామచంద్రయ్య, బోయపల్లి ఆంజనే యులు, బండారు రాములు, కొత్తపేట ఆంజనేయులు, సువార్తమ్మ పాల్గొన్నారు.

## భయం విడితే విజయం మీదే : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భయం వీడితే విజయం మీది అవుతుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అన్నారు శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని భయం విడితే విజయం మీదే అవుతుందని అన్నారు ప్రతి విద్యార్థి నిరంతరం సాధనం చేయడం వల్ల సబ్జెక్టుపై అవగాహన పెరిగి పరీక్షలు అంటే భయం ఉండదని తెలిపారు మీకు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినట్టయితే దానిపై ఎక్కువ అవగాహన పెంచుకోవడం వలన ఆ సబ్జెక్టు మీకు ఈజీగా మారుతుందని అన్నారు మార్చిలో నెలలో ఉన్నాయి ఎగ్జామ్స్ అని నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం సాధన చేయాలి అని చెప్పారు విద్యార్థి దశలో పదవ తరగతి అత్యంత కీలకమని ఇక్కడ మీరు మంచి మార్కులతో పాస్ అయితే జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చు అని అన్నారు మన జీవితంలో ఏది జరిగినా కూడా కుంగిపోద్దని నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ఇటీవల భారీగా మేస్, కాస్మోస్టిక్ చార్జీలు భారీగా పెంచిందని ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని మీరు మరింత ఉన్నత చదువులు చదవాలని కోరారు మీరు మంచి మార్కుతో పాస్ అయితే మన రాష్ట్ర ప్రభుత్వానికి మీరు ఉంటున్న వసతి గృహానికి మీకు మంచి పేరు వస్తుందని తెలిపారు అనంతరం నిష్ణార్థులైన ఉపాధ్యాయుల చేత సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఏం, మల్లికార్జున్, టీచర్లు వసతి గృహ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన డేను విజయవంతం చేయాలి

### -కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ బదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 10వ తారీఖున నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన రోజును విజయవంతం చేయాలని కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ బదావత్ సంతోష్ ఈరోజు కలెక్టర్ గారి సమావేశ మందిరంలో నిర్వహించిన డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా అధికారులకు సూచించారు. ఎన్.ఎఫ్. హెచ్. ఎస్ సర్వే ప్రకారం పిల్లలలో నులిపురుగుల సంక్రమణ 60 శాతంఉండేదని, ఇప్పటివరకు 14 రౌండ్స్ వేసిన ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వలన ప్రస్తుతం 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలలో నులిపురుగుల సంక్రమణ 2019-20 సంవత్సరంలో 2.5శాతం కు తగ్గిందని, కోవిడ్ తర్వాత ప్రస్తుతం నిలుపురుగుల సంక్రమణ 34 శాతం ఉందని తెలిపారు. నులిపురుగుల సంక్రమణ వలన చిన్నారులు పోషకాహార లోపానికి ముఖ్యంగా రక్తహీనతకు గురవుతున్నారని, తరచుగా కడుపు నొప్పి లాంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, కావున ఈ 15వ రౌండ్ ఫిబ్రవరి 10న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో 2,04,685 1-19 సంవత్సరాలు వయసుగల పిల్లలకు భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ 400 %ఎస్త్ర% మాత్రలు వేయాలని, ఈరోజు గైర్హాజరు అయిన విద్యార్థులకు ఫిబ్రవరి 17న వేయాలని తెలిపారు. కావున ముందుగా విద్యార్థి విద్యార్థులకు నులిపురుగుల సంక్రమణ ను నివారించే వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ రమణ , ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి కుమార్ ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గద్వాల్ చీరలు ,వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతికి వసతులు కల్పిస్తాం

### - జిల్లా కలెక్టర్ బి .ఎం .సంతోష్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని గద్వాల్ చీరలు, వ్యవసాయ మరియు ఇతర ఉత్పత్తుల ఎగుమతిని పెంచేందుకు అన్ని అవసరమైన వసతులు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నుంచి ఎగుమతి ప్రోత్సాహాన్ని పెంపొందించడంతో పాటు జిల్లాను ఎగుమతి హబ్‌గా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ఉత్పత్తుల వివరాలను సంబంధిత అసోసియేషన్ల సహాయంతో సేకరించి, విశ్లేషించి, నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గద్వాల్ చీరలు, పత్తి, గ్రౌండ్ నట్,మామిడి, బియ్యం వంటి ఉత్పత్తులు పెద్ద ఎత్తున అవుతున్నాయని, వాటిని ఎగుమతికి అవకాశాలు పెంచాలని సూచించారు. ఎగుమతుల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హ్యాండ్లూమ్ తప్పనిసరిగా ఎగుమతి మరియు దిగుమతి కోడ్ (%×జుజ%) నమోదు చేసుకోవాలని, దేశంలో నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని గద్వాల్ చీరలను ప్రాచుర్యంలోకి తేవాలని సూచించారు. జిల్లాలో ఒక సాధారణ సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. బియ్యం మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాలని అధికారులను ఆదేశించారు. ఇవన్నీ సమన్వయం చేసేందుకు పరిశ్రమల జనరల్ మేనేజర్‌ను నోడల్ అధికారిగా ఉండి, నిరంతరం అప్‌డేట్స్ ఇవ్వాలని, అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉత్పత్తి పెంచడమే కాక, మార్కెటింగ్‌ను స్థానికంగా, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీఎస్-ఐ పాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ నిశితంగా పరిశీలించి సకాలంలో ఆమోదించాలని అన్నారు. టి-ప్రైడ్ కింద మహిళా లబ్ధిదారులు 45% సబ్సిడీకి అర్హులు కాగా, పురుష లబ్ధిదారులు 35% సబ్సిడీని అందుకుంటారు. ఎస్టీ,ఎస్సీ కేటగిరీ అభ్యర్థులకు 25 యూనిట్ల సబ్సిడీ మంజూరికి ఆమోదించారు. ఈ సమావేశంలో ఈ కామర్స్ డిప్యూటీ డైరెక్టర్ సుధీన్ పాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్, ఏప్.ఐ.ఈ.ఓ కులకర్ణి, జాయింట్ డైరెక్టర్ సుజాత, సీపీఓ లక్ష్మణ్, ఎల్డియం అయ్యప్పు రెడ్డి, అగ్నిమాపక అధికారి అశోక్, చేనేత జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య, వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కృష్ణ రెడ్డి, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ సురేష్ బాబు, గ్రౌండ్ వాటర్ మోహన్, ఐ.పి.ఓ జి భాస్కర్ రెడ్డి హ్యాండ్లూమ్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే, జిఎంఆర్ సి సి కుంట మండల పర్యటన



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి శనివారం చిన్నచింతకుంట మండలంలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పలమర్రి నరేందర్ రెడ్డి తెలిపారు. దమగ్నాపూర్ గ్రామంలో ఉదయం 9,30, లకు వాల్మీకి కమ్యూనిటీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేయడము జరుగుతుందని గ్రామానికి చెందిన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయము 10 గంటల 30 నిమిషాలకు చిన్నచితకుంట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ ము నమూనా కార్యక్రమం లో పాల్గొని భూమి పూజ చేయడం జరుగుతుంది, అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం కింద మంజూరు అయిన చెక్కుల ను లబ్ధిదారులకు పంపిణీ చేసి అదేవిధంగా ప్రభుత్వ దవఖానకు నూతనంగా మంజూరు అయిన అంబులెన్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమానికి , మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని ఆయన తెలిపారు.

## దేవరకద్రలో ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల మండల కమిటీ ఎన్నిక




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన .ఫిబ్రవరి7న.జరిగే సాంస్కృతిక కళాకారుల మహా ప్రదర్శనలో భాగంగా ఎన్నై అశోక్ ఆధ్వర్యంలో ఏపూరి సోమన్న .అధ్యక్షతన డాక్టర్ డప్పు స్వామి సమక్షంలో .లక్ష డప్పులు వెయ్యి గొంతులు.కళాకారుల మహా ప్రదర్శనలో భాగంగా రొట్టె శేఖర్ జిల్లా. అధ్యక్షులు. సమక్షంలో దేవరకద్ర మండల కమిటీని. ఈరోజు శుక్రవారం. నాడు.ఎన్నుకోవడం జరిగినది.అని తెలిపారు.. రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి అంజనయులు. సమక్షంలో ఏకగ్రీవంగా. డప్పు కళాకారుల.మండల అధ్యక్షులుగా .భంగి రాజు. ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులు దొబ్బలి పెంటయ్య. దొబ్బలి వెంకటయ్య. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో. గడ్డమీది రాజు .రామస్వామి చెన్నప్ప .జగన్.కే రాజు .బాలు ప్రదీప్.మొఘల్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లించండి. మునిసిపల్ కమిషనర్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్లాట్ కి రూ :1000 రూపాయల చెల్లించి 2020 సంవత్సరంలో ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తు చేసుకొన్న ధరఖాస్తుదారులు మున్సిపల్ ఆఫీసు యందు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ఆఫీసు పని దినములలో ఉదయం 10గం.ల నుండి సాయంత్ర 5.గం.ల వరకు సంప్రదించి, తమ యొక్క ఫ్లోట్స్ ను రేగులరైస్ చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలిపారు.. ఇప్పటికే ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తులను పరిశీలన చేసిన వాటికి ఫీజును తెలియజేయజేశామన్నారు. అట్టి ధరఖాస్తుల వివరాలు కూడా హెల్ప్ డెస్క్ యందు పొందుపర్చబడినవి మరియు నమోదు చేసుకొన్న మొబైల్ నెంబర్ కు మెసేజ్ పంపించడమైనది. అట్టి ధరఖాస్తుదారులు మున్సిపల్ ఆఫీసు యందు లేక ఆన్లైన్ ఎల్ ఆర్ ఎస్ 2020 వెబ్ సైటు %ట్ట్రజూం://×తీర్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ%/ లో కూడా ఫి పేమెంట్ చెయ్యాలన్నారు .స్కీమ్ ఆఖరి గడువు మార్చ్ 31 అని తెలిపారు.తదుపరి ఎల్ ఆర్ ఎస్ స్కీం గడువు ముగిసినచో ఎల్ ఆర్ ఎస్ రుసుము కొత్త రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం వసూలు చేయబడును మరుయు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాసం ఉన్నది. ప్రస్తుతము అభ్యర్థులు డాక్యుమెంట్ విలువ పైన ఎల్ ఆర్ ఎస్ రుసుము వసూలు చేయబడుతున్నది. కావున ఈ అవకాశాన్ని ధరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విప్లవ వీరుడు గద్దరన్నకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విప్లవ యుద్ధనౌక, ప్రజాకవి గద్దర్ జయంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఘన నివాళి అర్పించారు పెబ్బేరు పట్టణ కేంద్రం సుభాష్ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరైన %మీూా% మేఘారెడ్డి గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కాన్మించి నిరుపేదల అభ్యున్నతికి విప్లవ గల మెత్తిన గద్దర్ ఎల్లకాలం ప్రజల గుండెల్లో, కళాకారుల గుండెల్లో పదిలంగా ఉంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అమరచింత పురపాలక కమిషనర్ గా ఎం. రవిబాబు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీ నూతన కమిషనర్ గా ఎం. రవిబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పుర కమిషనర్ గా గతంలో పనిచేసిన నూరుల్ నజీబ్ భూత్పూరు మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఎం. రవిబాబు మాట్లాడుతూ పట్టణంలోని సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు. ఇదివరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి పురపాలక కార్యాలయంలో పనిచేసినట్లు రవిబాబు తెలిపారు. పట్టణ అభివృద్ధికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు. బాధ్యతలు చేపట్టిన కమీషనర్ రవి బాబుకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

## మాజీ మంత్రి వర్యులు, జడ్చర్ల మాజీ శాసన సభ్యులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా

### - జడ్చర్లలో నిర్వహిస్తున్న మేగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి
### - మిడ్జిల్ మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్






**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో శుక్రవారం రోజు యం.వి.యస్ ఫంక్షన్ హాల్లో జరిగిన బి.ఆర్ .యస్ పార్టీ కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిలు గా పాల్గొన్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రణీల్ చందర్ మాట్లాడుతూ జనహృదయనేత, మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా జడ్చర్ల ప్రేమ్ రంగాగార్డెన్ లో నిర్వహించనున్న మెగారక్త దాన శిబిరం కార్యక్రమనికి మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల్లోని నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని ప్రతి సంవత్సరం జరుపుతున్న విధంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్.యస్ పార్టీ జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, , మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జడ్పీటీసీ శేషిరేఖ బాలు, జడ్చర్ల పట్టణ అధ్యక్షులు పిట్టల మురళి, సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు జంగారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జైపాల్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా , కమ్మరి నవీన్ చారి, రామకృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జగన్ గౌడ్, తిరుపతి నాయక్, రామకృష్ణ రెడ్డి, యూత్ వింగ్ అధ్యక్షులు బంగారు, మండల నాయకులు ప్రతాప్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, సుకుమార్ ,శ్రీనివాసులు, రఫిక్, మతిన్ భాస్కర్ నాయక్, గంజి శేఖర్,గంజి కృష్ణ, కరుణాకర్ రెడ్డి, ఆచారి,బుచ్చయ్య, దేవరాజ్, వెంకటయ్య, భాస్కర్ చారి, రవీంద్ర, సురేష్ కుమార్ రవీందర్, నర్సింహా, వరుణ్, కృష్ణనాయక్,రవి,విజయ్నాయక్, రాములు, లక్ష్మణ్.పవర్ సాయిలు,రామకృష్ణ రెడ్డి శేఖర్ రెడ్డి, లతో పాటు వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### 15 నుంచి 18 వరకు మన్యంకొండలో పద్యనాటక ప్రదర్శనలు : శ్రీమిత్ర కళానాట్యమండలి అధ్యక్షులు మనోహర్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మన్యకొండ క్షేత్రంలో నిర్వహించనున్న పద్యనాటక ప్రదర్శనలు ఘనంగా నిర్వహిద్దామని శ్రీమిత్రకళనాట్య మండలి అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి అన్నారు. మన్యంకొండ శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీమిత్ర కళానాట్యమండలి ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ నుంచి 18 వరకు నిర్వహించనున్న పద్యనాటక ప్రదర్శనల పోస్టర్లను శుక్రవారం తన నివాస గృహంలో మనోహర్ రెడ్డి ఆ సంస్థ కళాకారులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పద్యనాటక ప్రదర్శనలను భక్తులు తిలకించాలని కోరారు. శ్రీమిత్ర కళానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వి. నారాయణ మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తమ సంస్థ ఆధ్వర్యంలో పద్యనాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు 15న శాస్త్రీయ నృత్య ప్రదర్శన, మయసభ దుర్యోధన ఏకపాత్రాభినయం, శ్రీరామాంజనేయ యుద్ధ ఘట్టం, శ్రీకృష్ణ రాయబారం పూర్తినాటకం, 16న శ్రీరామాంజనేయ యుద్ధ సీను, అశ్వత్థామ పద్యనాటకం, శ్రీకృష్ణరాయబారం, 17న శ్రీకృష్ణాంజనేయ యుద్ధ ఘట్టం, మయసభ దుర్యోధన, 18న అన్నమయ్య సంకీర్తనాలహరి, భజనలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో స్వరలహరి కల్చరల్ అకాడమీ అధ్యక్షులు నాయిని భాగన్నగౌడ్, డీకే ఆంజనేయులు, సలీం, నర్సింలు, భాస్కరాచారి, రాజు, దత్తాత్రేయచారి, రామకృష్ణ, కృష్ణయ్య, సత్తయ్య, సుధాకరాచారి, గంగన్న పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని బిజెపి ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమరచింత లో మున్సిపల్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అమరచింత మండలంలో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు తక్షణమే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మండలంలో, మున్సిపాలిటీ లో నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుమీద ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అని పేరు తీసివేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను ఎత్తివేయాలని ఈమె కోరారు. రైతు భరోసా ను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. మండల పరిధిలోని నందిమల్ల, ధర్మాపూర్ రోడ్ల నిర్మాణం కై శంకుస్థాపనలు చేసి ఇప్పటివరకు పనులను చేపట్టలేదని ఆమె ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించ కుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని లావణ్య హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేర్వ రాజు, హరీష్, క్యామ భాస్కర్, సురేష్, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి, నరాల నారాయణ, అనిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులుకోడింగ్ పాఠశాల ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోడింగ్ పాఠశాల ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతికతపై పట్టు సాధించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో డిసెంబర్ ఆరవ తేదీ నుండి ప్రారంభించిన కోడింగ్ పై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు విద్యార్థులు కోడింగ్ ఏ విధంగా నేర్చుకుంటున్నారని తనిఖీ చేసి కొంత సమయం స్వయంగా వారికి కోడింగ్ చార్ట్ జిపిటిపై క్లాసులు చెప్పారు విద్యార్థులు ఇప్పటినుంచే సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని విద్యార్థులకు ఏ సందేహం ఉన్న ఈ లైవ్ స్ట్రీమింగ్ లో శిక్షణ ఇచ్చే వారిని అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు కోడింగ్‌పై విద్యార్థులు అడిగిన సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో జిసి ఈవో సుబ్బలక్ష్మి తాసిల్దార్ తిలక్ రెడ్డి కేజీబీవి ప్రిన్సిపాల్ దీప్తి తదితరులున్నారు.

## ప్రజలలో కాంగ్రెస్ నమ్మకం కోల్పోయింది: గౌడ నాయక్.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలో వనపర్తి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం పాత్రికేయ సమావేశం సాగర సంగం కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కన్వీనర్ మాధవరావు సునీల్ వాల్మీకి రావడం జరిగింది. ఈ సమావేశంలో మండల నాయకుల ఆధ్వర్యంలో మండల సోషల్ మీడియా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. సోషల్ మీడియా మండల కన్వీనర్ గా జె పర్వతాలు, ప్రధాన కార్యదర్శి విష్ణు సాగర్, కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి వెంకటాపూర్ పరుశు రాం, జానంపేట కుయ్యూ, సేరుపల్లి నుండి రాము యాదవ్ మరియు శ్రీను, నగరాల నుండి శరత్, నాగసానిపల్లి నుండి రాఘవేందర్, తాటిపాముల నుండి జీ రమేష్, కమలాపురం నుండి విజయ్ కుమార్ రెడ్డి,లను మండల సోషల్ మీడియా కమిటీ సభ్యులుగా ప్రకటించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన మండల సోషల్ మీడియా కన్వీనర్ జె.పర్వతాలు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎంపిక చేయడం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మండల నాయకులు మరియు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ లు కలిసి నూతన సోషల్ మీడియా కన్వీనర్ను శాలువాతో సన్మానించడం జరిగింది. పత్రికా సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు గౌడ నాయక్ మాట్లాడుతూ ఆరు పథకాలనే సాకుతో ప్రజలను మరియు రైతులను 420 రోజులుగా పబ్బం గడుపుతుందని, ఈ విషయాన్ని మండల ప్రజలందరూ గుర్తించాలని తెలిపారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి మాట్లాడుతూ బిజెపి ఎంపీ బండి సంజయ్ తెలంగాణ గద్దర్ను అవమానపరుస్తూ సమంజసం కాదని, గద్దర్ని అవమానించి మాట్లాడటం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో పాల్గొన్న జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, పృథ్వీరాజ్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గౌడ నాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, సోషల్ మీడియా కార్యదర్శి విష్ణు సాగర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రాధాకృష్ణ,మాజీ సర్పంచ్ బక్కన,మాజీ సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ రెడ్డి,ఉప సర్పంచ్ శివసాగర్, అర్జున్ యాదవ్, సంపత్ కుమార్ నాయుడు, సూర్యవంశం రాజు, కో ఆప్షన్ నెంబర్ ఆరిఫ్,గుంటి వెంకటేష్, గుంటి కృష్ణయ్య,సిరజుద్దీన్, విజయ్ వర్ధన్ రెడ్డి, పరశురాం, రాఘవేందర్, శరత్ లు పాత్రికేయ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు సియంకు ఆహ్వానం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మన్యం కొండ దేవస్థానం పాలకమండలి చైర్మన్, సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో శుక్రవారం కలిసి మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, బ్రహ్మోత్సవాలకు వచ్చే తేదిని ఎమ్మెల్యేతో సంప్రదించి త్వరలో ఖరారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరియు మన్యం కొండ దేవస్థానం పాలకమండలి చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సదన్‌ను సందర్శించిన కలెక్టర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో ఉన్న బాల సదన్ ( అనాధ ఆశ్రమం) ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. బాల సదన్ గదులు, కిచెన్ ను చూశారు. పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. బాల సదన్ లో నూతనంగా నిర్మించబోయే పలు నిర్మాణ పనుల స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ కొత్తగా నిర్మించే పనులకు సంబంధించి డి డబ్ల్యు ఓ జయ ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వడంతో శుక్రవారం కలెక్టర్ ఆ స్థలాలను పరిశీలించారు.

## పెద్దమందడి గ్రామపంచాయతీలో మురుగు కాల్వలను శుభ్రం చేసి.. వీధి దీపాలను అమర్చండి

### - గ్రామ యువకుడు తన్వీర్ అహ్మద్‌తో కలిసి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గ్రామ యువకులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని గత కొన్ని రోజులుగా డ్రైనేజీలో చెత్త తొలగించక పోవడంతో పాటు వీధి దీపాలు పనిచేయక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ యువకుడు తన్వీర్ అహ్మద్ తో కలిసి మాజీ సర్పంచ్ వెంకటస్వామి గ్రామ యువకులు తాసిల్దార్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీలు శుభ్రం చేసుకోకపోవడం వలన గ్రామంలోని ప్రజలు వివిధ రోగాలకు గురి అవుతున్నారు తక్షణమే డ్రైనేజీలు శుభ్రంచేయవలసిందిగా కోరుతున్నాం అదేవిధంగా వీధి దీపాల సమస్య కారణంగా ప్రజలు రాత్రి సమయంలో ఇబ్బందులకు గురి అవుతున్నారు వీధి దీపాల సమస్య ఎక్కడెక్కడ ఉందో పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాం మురికి కాలువ వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు ఈ సమస్యను కూడా పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాం అదేవిధంగా గ్రామంలో రోడ్లపై ఎక్కువపడితే అక్కడ ఉంది కావున రోడ్లను కూడా శుభ్రంగా ఉంచాల్సిందిగా పెద్దమందడి గ్రామ యువ నాయకుడు తన్వీర్ అహ్మద్ ఆధ్వర్యంలో యువతతో కలిసి ఫిర్యాదు చేస్తున్నాం కావున తక్షణమే న్యాయ గ్రామ సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఆర్ నరేష్ హనుమంతు వంశీ భరత్ సందీప్ పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలు బండలాగుడు పోటీలు

### - పెబ్బేరులో చౌడేశ్వరి ఉత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలతో పండుగ శోభ...
### - సీనియర్ విభాగంలో బండలాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతుసంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని ఆయన కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు పోషకులు, నిర్వాహకులు రైతు సంఘం నాయకులు మండల పరిధిలో గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి వసతి గృహాలకు వస్తువుల సరఫరాకు ఆహ్వానం - అదనపు కలెక్టర్ పి అమరేందర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు (28) బి.సి ప్రీమెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహములకు అవసరమైన 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ప్రభుత్వము నుండి గుర్తింపు పొంది ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్ కోరనైనదని నగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాలకు 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ఆసక్తి గల వారు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు క్రింద రూ.20,000/-ల జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి నాగర్ కర్నూల్ %శ్రీ%వారి పేరు మీద డి.డి. రూపములో చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ ఫారమును జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయము, నాగర్ కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు పొందవచ్చునన్నారు. పూర్తి చేసిన టెండర్ ఫారమును చివరి తేది. 07-02-2025 నాడు సాయంత్రం 4.00 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయము, నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సీల్డ్ బాక్స్ లో వేయగలరు. అట్టి టెండర్ ను అదనపు కలెక్టర్, (రెవెన్యూ) / చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ గారి కార్యాలయము యందు తేది. 10-02-2025 రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును. గడువు తరువాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవని అదనపు కలెక్టర్ పి అమరేందర్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి నియోజకవర్గంలోని సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేయడం వలన నారాయణపేట రైతులకు అదనంగా వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది అని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అలాగే నియోజకవర్గంలోని ధన్వాడ మండలంలోని డిగ్రీ కళాశాలలకు నూతన భవనం, కోయిలకొండ మండలంలో డిగ్రీ కళాశాల, మరికల్ మండలంలో ఇంటర్మీడియట్ కళాశాల, ధన్వాడ కి డబుల్ లేన్ రోడ్డు మొదలగు వాటి గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గంలో 3 కొత్త మండలాలు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించి చర్చించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు

## విద్యార్థులకు ఉపాధ్యాయులే దిశా నిర్దేశం చేయాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మిరాజుల్ల ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ శిక్షణ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా డిఇఓ శ్రీ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. డి ఈ ఓ మాట్లాడుతూ ,నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఉండే పిల్లలకు పదవ తరగతి తర్వాత వారు ఏ కోర్సులో చేరితే ఉపాధి అవకాశాలు భవిష్యత్తు ఉంటాయో తెలియజేసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి అవకాశాలు కూడా నూతనము ఏర్పడుతుంటాయని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ గౌడ్, జనార్దన్ రెడ్డి, షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్

**గద్వాల జిల్లా :** గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757